[2010] 3 ఎస్.సి.ఆర్. 159

ఎం.పి. రాష్ట్రము

వర్సెస్

సుఘర్ సింగ్ మరియు ఇతరులు

(క్యురేటివ్ పిటిషన్ (క్రిమినల్) నెంబర్లు 7-8/2009)

మార్చి 9, 2010

[కె.జి. బాలకృష్ణన్, భారత ప్రధాన న్యాయమూర్తి, ఎస్.హెచ్. కపాడియా, అల్తామస్ కబీర్ మరియు ఆర్.వి. రవీంద్రన్, న్యాయమూర్తులు]

*భారత రాజ్యాంగము, 1950:*

*సుప్రీం కోర్టు రూల్స్, 1966 లోని ఆర్డర్ XLVII తో కలిపి చదువబడిన ఆర్టికల్ 142 - క్యురేటివ్ పిటిషన్ - నిర్దోషిత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రం దాఖలు చేసిన అప్పీళ్లలో, ఎనిమిది మంది నిందితులలో నలుగురిని మాత్రమే చేర్చింది, సుప్రీం కోర్టు, తేదీ 7.11.2008 నాడు వెలువరించిన తన తీర్పు ద్వారా ప్రతివాదులుగా చేర్చబడని మరియు నోటీసు జారీ చేయని వారితో సహా నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటించడాన్ని త్రోసిపుచ్చింది — నిర్ణయం: వారిలో నలుగురు మాత్రమే కోర్టు ముందు ప్రతివాదులు కాగా, ఇతరులు వాదనలు వినిపించనప్పటికీ, నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటించడాన్ని పక్కన పెట్టడంతో సహజ న్యాయ సూత్రాల తీవ్రమైన ఉల్లంఘన జరిగింది - 7.11.2008 నాటి తీర్పు ఉపసంహరించబడింది — నిందితుడు - ప్రతివాదులు కస్టడీలో ఉంటే వెంటనే విడుదల చేయాలని ఆదేశించబడింది - ఈ నలుగురు నిందితులను ప్రతివాదులుగా చేర్చాలని, నిందితులందరికీ కొత్తగా నోటీసు ఇవ్వాలని ఆదేశంతో కొత్తగా విచారణ జరపాల్సినందుకు ఈ అప్పీళ్లను ఫైలుకు పునరుద్ధరించబడ్డాయి - ప్రాక్టీస్ మరియు విధానం - సుప్రీం కోర్టు రూల్స్, 1966 - ఆర్డర్ XLVII - సహజ న్యాయం — తీర్పు — ఉపసంహరించబడింది.*

క్రిమినల్ అప్పీలు అధికార పరిధి:

క్రిమినల్ అప్పీల్ నెంబర్లు. 1362-1363/2004.

లోని

ఆర్.పి.(క్రిమినల్) D 37915/2008

లో

క్యురేటివ్ పిటిషన్ (క్రిమినల్) నెంబర్లు 7-8/2009.

Crl.A.నెం.లు 1362-1363/2004 లోని R.P.(క్రిమినల్) D 37915/2008 లో క్యూరేటివ్ పిటిషన్ (క్రిమినల్) నెం. D 6924/2009 తో పాటు క్రిమినల్ అప్పీల్ నెం.242/1991 మరియు 253/1991 లో గ్వాలియర్ లోని మధ్యప్రదేశ్ హైకోర్టు యొక్క జబల్పూర్ ధర్మాసనం తేదీ 3.1.2003 నాడు వెలువరించిన తీర్పు మరియు ఉత్తర్వు నుండి.

హాజరైన పక్షాల తరపున జై ప్రకాష్ పాండే, నీరజ్ కెఆర్. మిశ్రా.

ఈ కోర్టు యొక్క ఉత్తర్వు వెలువరించబడింది.

## ఉత్తర్వు

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని శివపురిలోని సెషన్స్ జడ్జి ఎనిమిది మంది నిందితులను IPC సెక్షన్ 149 తో కలిపి చదివబడిన సెక్షన్ 302, IPC సెక్షన్ 149 తో కలిపి చదివబడిన సెక్షన్ 326 మరియు ఇతర అనుబంధ నేరాల గురించి విచారించారు. నిందితులందరూ వారిపై అభియోగాలు మోపబడిన నేరాలకు దోషులుగా నిర్ధారించబడ్డారు మరియు IPC యొక్క సెక్షన్ 149 తో కలిపి చదివబడిన సెక్షన్ 302 కింద శిక్షార్హమైన ప్రధాన నేరానికి అందరూ దోషులుగా నిర్ధారించబడ్డారు మరియు జీవిత ఖైదు విధించబడ్డారు మరియు మిగిలిన నేరాలకు వారికి కఠిన కారాగార శిక్ష విధించబడింది. నిందితులు మధ్యప్రదేశ్ హైకోర్టు ముందు రెండు అప్పీళ్లను దాఖలు చేశారు, అవి క్రిమినల్ అప్పీల్ నెంబర్లు 242/1991 మరియు 253/1991. మధ్యప్రదేశ్ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం తన 3.1.2003 నాటి తీర్పు ద్వారా, అప్పీలుదారులుగా ఉన్న నిందితులపై విధించిన నేరారోపణ మరియు శిక్షను పక్కన పెట్టింది. దీనితో ఏకీభవించక, రాష్ట్రం క్రిమినల్ అప్పీల్ నెంబర్లు 1362-1363/2004 ని ధాఖలు చేసింది. ఎనిమిది మంది నిందితులు ఉన్నప్పటికీ, ఈ అప్పీళ్లలో సుఘర్, లక్ష్మణ్, ఓంకార్ మరియు రమేష్ అనే నలుగురు నిందితులను మాత్రమే పక్షం యొక్క ప్రతివాదులుగా చేర్చారు. ఇతర నిందితులు భోజా, రఘుబీర్, పూరన్ మరియు బల్బీర్ లను ఈ క్రిమినల్ అప్పీ లల్లో

ప్రతివాదులుగా చేర్చలేదు, తత్ఫలితంగా వారికి నోటీసులు జారీ చేయలేదు. ఈ కోర్టు, పైన పేర్కొన్న క్రిమినల్ అప్పీలులల్లో నవంబర్ 7, 2008న ఇచ్చిన తీర్పు ద్వారా, హైకోర్టు నిందితులను నిర్దోషులుగా ప్రకటించడాన్ని తిరిగి మార్చింది మరియు ఐపిసి సెక్షన్ 149 తో పాటు కలిపి చదివబడిన సెక్షన్ 304 పార్ట్-II కింద శిక్షార్హమైన నేరాలకు పాల్పడినట్లు గుర్తించి వారికి ఆరు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. సెక్షన్ 148 కింద శిక్షార్హమైన నేరాలకు, అలాగే ఐపిసి సెక్షన్ 149 తో పాటు కలిపి చదివబడిన సెక్షన్ 326 కింద, ఈ నేరాలకు సంబంధించి నిందితులకు సెషన్స్ కోర్టు విధించిన శిక్షను ఈ కోర్టు సమర్థించింది.

పిటిషనర్ల తరపు న్యాయవాది వాదనలు విన్నాము. ప్రతివాది రాష్ట్రం, స్టాండింగ్ కౌన్సెల్ ద్వారా నోటీసు ఇచ్చినప్పటికీ, హాజరు కాలేదు.

భోజా, రఘుబీర్, పూరన్, బల్బీర్ లను నిర్దోషులుగా ప్రకటించడాన్ని విచారణకు అవకాశం ఇవ్వకుండానే త్రోసిపుచ్చడంపై నిందితుడు నెం.2 (రఘుబీర్), నిందితులు నెం.4, 5 (సుఘర్ సింగ్, లక్ష్మణ్) ఈ క్యురేటివ్ పిటిషన్లను దాఖలు చేశారు. వారిలో నలుగురిని మాత్రమే ఈ కోర్టు ముందు ప్రతివాదులుగా చేసినప్పటికీ, ఇతరుల వాదనలను వినకపోయినప్పటికీ, నిందితులందరి నిర్దోషిత్వాన్ని పక్కన పెట్టడంతో సహజ న్యాయ సూత్రాల తీవ్రమైన ఉల్లంఘన జరిగిందని మేము గమనించాము. అందువల్ల, నవంబర్ 7, 2008 న క్రిమినల్ అప్పీల్ నెం.1362-1363/2004 లో ఈ కోర్టు ఇచ్చిన తీర్పును తప్పని పరిస్థితులల్లో ఉపసంహరించుకుంటున్నాము.

పర్యవసానంగా, నిందితులు సుఘర్ సింగ్, లక్ష్మణ్, ఓంకార్ మరియు రమేష్, వారు కస్టడీలో ఉంటే, వెంటనే విడుదల చేయాలని ఆదేశించాము.

ఫలితంగా, ఈ క్యురేటివ్ పిటిషన్లు పరిష్కరించబడ్డాయి, క్రిమినల్ అప్పీల్ నెంబర్లు 1362-1363/2004 లో ఇతర నలుగురు నిందితులను (భోజా, రఘుబీర్, పూరన్ మరియు బల్బీర్) ప్రతివాదులుగా చేర్చాలని మరియు నిందితులందరికీ తాజాగా నోటీసులను జారీ చేయాలని ఆదేశిస్తూ కొత్తగా విచారణ కోసం ఫైల్ కు పునరుద్ధరించబడింది.

ఈ క్యురేటివ్ పిటిషన్లు పరిష్కరించబడ్డాయి.

అనువాదకుడు: సి.ఎస్.ఆర్.

అనువదించిన ఆంగ్ల పేజీల సంఖ్య: 3